జస్టిస్ సువ్వస్వామి అ సందర్భంగా ప్రసంగిస్తూ, ఇటీవలి కాలంలో పేదరికాన్ని గౌరవించడానికి బదులు ఎంపదస్సు, అధికారాన్ని ఆరాధిస్తున్నందుకు విచారం ప్రకటించారు. ఇద్దరు గొప్ప పండితులకు సన్మానం చేసినందుకు ఈ మహోత్సవాన్ని ఆయన అభినందించారు.

శ్రీ కందాల పరమేశ్వరశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు పద్మశ్రీ వ్యక్తి మండలి సాంకేతిక నిపుణుడుగా ఇదివరకు పనిచేసిన శ్రీ వి. రామచంద్రరావు సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ వెంకటరంగయ్య, శ్రీ విశ్వనాథశాస్త్రి సముచితరీతిన సమాధానంచెప్పారు.

సంగీతకళాకారిణి ప్రిన్సిపాల్ శ్రీ నూకాలచిన సత్యనారాయణ పాటకచేరీ జరిగింది శ్రీ పేరి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

చిన్ననీటి వనరుల అభివృద్ధికి 39 కోట్ల ఆర్థిక సహాయం

—శ్రీ రత్నసభాపతి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, జనవరి 18— రాష్ట్రంలోని చిన్ననీటి వనరుల అభివృద్ధికి ఈ సంవత్సరంలో 39 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయడానికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు నిర్ణయించినట్టు బ్యాంకు వర్కింగ్ ఇన్‌చార్జి శ్రీ బండారు రత్నసభాపతి నిన్న రాజంపేటలో ఆంధ్రజ్యోతి విలేకరి తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పంపింగ్ పథకాలకు కూడా ఈ సహాయం లభిస్తుందని అవసరాలకు సిద్ధంగావున్న ప్లానులకు పేక పథకాలకు కూడా బ్యాంకు సహాయం చేస్తుందని.

రాష్ట్రంలో మత్స్య పరిశ్రమల అభివృద్ధికి రెండుకోట్ల రూపాయల మొత్తాన్ని పెచ్చించడం జరుగుతుందని అగ్రికల్చరల్ రీసైనాన్స్ కార్పొరేషన్ వంద పథకాలను మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఈ బ్యాంకు కడప, నెల్లూరు జిల్లాలలో గొర్రెల పెంపకం నిమిత్తం మంజూరు చేసిన ఆర్థిక సహాయం గురించి శ్రీరత్న సభాపతి ప్రస్తావించి కడపకు 18½ లక్షలు, నెల్లూరుకు రూ మీద్ది లక్షలు ఇవ్వడం జరిగిందని ఈ ఏడాది పాడి పశువులు కొనడానికి 25 లక్షలు కడప జిల్లాకు ఇచ్చినదని అన్నారు. ఈ జిల్లాలో కమ్యూనిటీ జరిగేషన్ బావుల త్రవ్వకానికి కొంత మొత్తాన్ని ప్రత్యేకించడం జరిగిందని ఆయన చెప్పారు.

కడపలో నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించే కడప భూమి తనఖా బ్యాంకు భవనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో శంకుస్థాపన చేస్తారని శ్రీ రత్న సభాపతి తెలిపారు.

లిస్బన్‌లో పోర్చుగీస్ నౌకపై బాంబుదాడి

లిస్బన్, జనవరి 17— సరకుల సరఫరా చేయడానికి వచ్చిన పోలిమెట్ నౌకపై బాంబు దాడి జరగడంతో ఆ నౌక పడకు దింపకుండానే పోర్చుగల్ నుంచి వెళ్ళిపోయింది.

కర్ణాటకకు చాటుగాచేరవేస్తున్న ధాన్యం అధికారుల స్వాధీనం

హిరాబాద్, జనవరి 18— సబ్ ఇన్స్పెక్టరు శ్రీ దామోదర్ రెడ్డి నాయకత్వాన విహార విభాగం ఉద్యోగుల బృందం ఒకటి ఇటీవల హిరాబాద్ వద్ద కర్ణాటక రోడ్ రవాణా కార్పొరేషన్ బస్సు ఒక బస్సును నిలిపి, దానిలోని నాలుగు క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

ఆ బస్సు డ్రైవరును, కండక్టరును అధికారులు అరెస్టుచేసి, దర్యాప్తు పూర్తి అయ్యేవరకు ఆ బస్సును పోలీసులు స్వాధీనపర్చారు.

అంతకు ముందు కర్ణాటకకు 18½ క్వింటాళ్ళ బియ్యం దాటుగా చేరవేస్తున్న ఏడు గుర్రాలను విహార అధికారులు పట్టుకున్నారు. దాటుగా ఇలా బియ్యం కర్ణాటకకు చేరవేయడానికి యత్నించిన అయిదుగురు వ్యక్తులను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

మల్బరీ తోటలు

(1వ పేజీ తరువాయి)

శ్రద్ధ చూపవలసిందిగా అదేశిస్తున్నట్టు మంత్రి చెప్పారు. ప్రతి జిల్లాలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి నిర్మాణ పథకం రూపొందించి పంపిన సమాచారం ప్రకారం ఫిబ్రవరి 27న ప్రతిపాదించిన చిత్తూరుజిల్లాలో అది ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు.

హైదరాబాదులో 20 లక్షల రూపాయల వ్యయంతో చేనేత భవనాన్ని నిర్మించనున్నట్టుకూడా ఆయన తెలిపారు దీనికి ఈ నెల 31న శంకుస్థాపన జరగనున్నది.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఎండాయతీ రాజ్ మంత్రి శ్రీ బుకలాపు లక్ష్మణదాసు ప్రసంగిస్తూ, చేనేత పరిశ్రమ అభివృద్ధికి శ్రీ శేషవులు చేస్తున్న కృషిని కొనియాడారు ఎండాయతీరాజ్ శాఖ ఈ కృషికి దోహదం చేయగలదని ఆయన హామీ ఇచ్చారు.

సర్పంచ్ ద్వారా చేనేత సమస్యను పరిష్కరించుకున్నందుకు ఆంధ్ర చేనేత సహకార సంఘం యాజమాన్యాన్ని, కార్మికులను, ముఖ్యంగా శ్రీ సుంకర కనకారావును మంత్రులు ఇరువురు అభినందించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ టి రామకృష్ణయ్యకు ఈ సందర్భంగా సన్మానం జరిగింది

కార్మిక సంఘం నాయకుడు శ్రీ సుంకర కనకారావు, స్థానిక శాసన సభ్యుడు శ్రీ దమ్మాలపాటి రామారావు శ్రీ రామకృష్ణయ్య కూడా ప్రసంగించారు కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ యు.వెంకటేశ్వరరావు స్వాగతం పలకగా. కార్యదర్శి శ్రీ కె. జి. కృష్ణమూర్తి వందన సమర్పించారు.

అంతకుముందు కార్మిక సంఘం మాజీ కార్యదర్శి శ్రీ కె. ఎన్. ఎస్. కర్మ మృతికి సమావేశం సంతాపం తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో 20మందికిగాయాలు

భద్రాచలం సమీప గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జనవరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు ప్రాజెక్టు వింగ్

ఆఫీసు ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.ఎస్.సి. డివిజన్ నెం. 1. నందిగామ

షార్టుటైము చిట్‌టెండరు నోటీసు నెం. 26/75-76

దిగువ తెలియవర్చబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు ఆహ్వానించ కలిగిన వి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్లు మరియు ప్రభుత్వమందు నమోదైన సంస్థలనుండి తేదీ 23-1-76 తేదీ లా॥ గం. 4-00ల వరకు తీసుకోబడి తరిగి అదేరోజు సా॥ గం. 4-30లకు అప్పటికి హాజరు అయిన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును.

క్ర. సం.	పనియొక్క పేరు	టెండరు ఫారమ్ వెల	నిర్మాణపు డిపాజిట్ 1%	టెండరు మొత్తపు 1% బిడ్డింగు డిపాజిట్	పనిని పూర్తి చేయు కాలము	కంట్రాక్టరు తరగతి
		రు.	రు.	రు.-పై.		
1.	బ్లాకు నెం. 16లో ఎన్.సి. కెనాల్ యొక్క కి.మీ. 51 600 నుండి 50 203 వరకు డైవర్షన్ చానల్ ఎర్త్ వర్కు ఎక్స్‌కావేషన్	10,200/-	280.00	5-40	2 నెలలు	K 2
2.	బ్లాకు నెం. 16లో, కొణకంచి చెరువు (కంచెల మేజరు క్రింద) యొక్క కి.మీ. 0 00 నుండి 0.402 వరకు ఎర్త్ వర్కు ఎక్స్‌కావేషన్ 3 Nos. స్లూయిస్‌ల నిర్మాణములోపహా	5,000/-	85.00	5.40	2 నెలలు	K 2
3.	బ్లాకు నెం. 16లో కంచెల మేజరు కి.మీ. 0 00 నుండి 1.609 వరకు ఎర్త్ వర్కు ఎక్స్‌కావేషన్ (మిగిలిన పని)	14,00/-	210.00	5-40	2 నెలలు	K 2
4.	బ్లాకు నెం. 16లో కంచెల మేజరుపై 1R. 2L. 3R. 4L. 5R. 6R. 7L. 8R. 9L స్లూయిస్‌లు 9 Nos. నిర్మించుట.	10,000/-	155.00	5-25	2 నెలలు	K 2
5.	బ్లాకు నెం. 16 లో కంచెల మేజరుపై 10L. 11R. 12L. 13R. 14L. 15R. 16L మరియు 19R స్లూయిస్‌లు 8 Nos నిర్మించుట.	14,000/-	210.00	5-25	2 నెలలు	K 2
6.	బ్లాకు నెం. 16 లో పోతంపల్లి మేజరుపై 1R. 2L. 3R. 4L. 5L. మరియు 6TE స్లూయిస్‌లు 6 Nos నిర్మించుట.	7,000/-	105.00	5-25	2 నెలలు	K 2
7.	బ్లాకు నెం. 16 లో పోతంపల్లి మేజరు-2 కి.మీ. 0 00 నుండి 1 402 వరకు ఎర్త్ వర్కు ఎక్స్‌కావేషన్ 2 Nos స్లూయిస్‌ల నిర్మాణములోపహా	5,000/-	85.00	5-40	2 నెలలు	K 2
8.	పవాజుపేట మైనరుపై (కంచెల మేజర క్రింద) 1 L, 2 R. 3 R 4 L, 6 R, 7 R. 8 TE, 9TE స్లూయిస్‌లు 8 Nos. మరియు నిర్మల్ ఎక్షిడ్ కి.మీ. 1.106 వద్ద నిర్మించుట	1000/-	60.00	5-25	2 నెలలు	K 2
9.	పెద్దవరం మైనరు నెం. 2 (కంచెల మేజరుక్రింద) కి.మీ 0 00 నుండి 0 302 వరకు నర్సీపట్టు ఎక్స్‌కావేషన్ 3 Nos స్లూయిస్‌ల నిర్మాణంతోపహా	3 000/-	45.00	5-40	2 నెలలు	K 2
10.	కంచెల మేజరు క్రింద పెద్దవరం మైనర్ నెం. 3 కి.మీ 0.00 నుండి 0 620వరకు ఎర్త్‌వర్కు ఎక్స్‌కావేషన్ 2 Nos స్లూయిస్ మరియు 3 Nos డ్రాపుల నిర్మాణ మతోపహా	10,000/-	150.00	5-40	2 నెలలు	K 2
11.	పెద్దవరం మైనరు 3 (కంచెల మేజరు క్రింద) కి మీ 0 620 నుండి 1.006 వరకు ఎర్త్ వర్కు ఎక్స్‌కావేషన్ - 3 Nos స్లూయిస్‌లు. 2 Nos డ్రాపులు మరియు 1 నెం పైపు కల్వర్టు నిర్మాణములో పహా	10,000/-	150/-	5.40	2 నెలలు	K. 2
12.	కంచెల మేజరుపై 21 R 22L మరియు 23L స్లూయిస్‌లు 3 Nos. నిర్మించుట	9,000/-	140/-	5.22	2 నెలలు	K. 2
13.	ఏటూరు మేజరుపై 10 Nos స్లూయిస్‌లు (3L. 4L. 5L. 8R 9L. 12R. 13L. 14R. 15L. 17L) నిర్మించుట	30 000/-	450/-	5.40	4 నెలలు	L S
14.	ఏటూరు మేజరుపై 24L. 25R. 27R స్లూయిస్‌లు 3 Nos నిర్మించుట	14.000/-	210/-	5.25	2 నెలలు	K. 2
15.	శనగపాడు మేజరు 2 క్రింద 9 L మైనరుపై 0.570 వద్ద (0.2.550) పైపు కల్వర్టు నిర్మించుట	3,300/-	50/-	5.25	1 నెల	K2
16.	శనగపాడు మేజరు 2 క్రింద 12 R మైనరు కి.మీ 0.033 (పై 0.0.110) వద్ద రెగ్యులేటరు నిర్మించుట	1.650/-	25/-	5.25	1 నెల	K2
17.	శనగపాడు మేజరు 2 క్రింద 6 L మైనర్‌పై కి.మీ 0.369 (పై 0.1.550) వద్ద పైప్ మైనర్ నిర్మించుట	4.700/-	70/-	5.25	1 నెల	K2
18.	శనగపాడు మైనరు I కి.మీ. 0/0 నుండి కి.మీ 0.168 వరకు మరియు శనగపాడు మైనరు 2 కి.మీ. 0/0 నుండి కి మీ. 0.4[illegible] వరకు ఎర్త్‌వర్కు ఎక్స్‌కావేషన్ మరియు 3' డ్రాపులు. 3 Nos. 2' డ్రాపు 1 No. పైపు కల్వర్టు 1 No మరియు టి. టి. స్లూయిస్‌లు 6 Nos నిర్మించుట.	21.000/-	315/-	12-65	3 నెలలు	L. S.
19.	కంచెల మేజరు 17-32 నుండి కి.మీ. 18.44 వరకు (10.6-050 నుండి 11-3.440 వరకు) 5 Nos డ్రాపులు నిర్మించుట.	20.000/-	305/-	12-65	3 నెలలు	L. S.

గమనిక : పైన పేర్కొన్న ఎన్నెస్టుమెంటు డిపాజిట్‌కు అనంగా ఎన్నికైన టెండరుదారులు అగ్రిమెంటు అయిన పనియొక్క ఎస్. ఎస్. డిగా ఎన్నెస్టుమెంటు డిపాజిటు 2/3 కు సమానముగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలి.

పైన పేర్కొన్న పనులకు టెండరు ఫారాలు 20-1-76 వరకు యివ్వబడును. ఆ తేదీ తర్వాత చేయబడవని పాఠకులు గమనించగలరు.

పైన పేర్కొన్న పనులకు టెండరు ఫారాలు 23-1-76 నుండి 24-1-76 వరకు పనిచేయు సమయములో ఇవ్వబడును. పైన పేర్కొన్న పనులకు టెండరు షెడ్యూళ్ళు జిల్లా (పావను యుస్వామిని) పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎన్.ఎస్. ప్రాజెక్టు, ఇగ్గయ్యపేట వారి పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఇగ్గయ్యపేటలో చెల్లింపు అయ్యేలా బ్యాంక్ డ్రాఫ్టుద్వారా చెల్లించి బ్యాంకు డ్రాఫ్టు దరఖాస్తుకు జతపరచి పంపాలి. ప్రత్యేకముగా కొనవలసిన టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పొందగోరువారు ప్రతి సెటుకు రు. 5/- లు అదనంగా చెల్లించాలి. పోస్టుద్వారా పంపబడినవారు రసీదులో పోయినచో అవస్థగా చేరినను దిగువ పంతకముదారు ఎట్టి బాధ్యత వహించరు.

ఏకారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎన్.ఎస్.సి. డివిజన్ 1, నందిగామ వారు రిజర్వు చేసుకొనివున్నారు.

(పి. అచ్యుతరామయ్య)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి
ఎన్.ఎస్.సి. డివిజన్ 1, నందిగామ,
కృష్ణా జిల్లా (ఆం.ప్ర).

DB/T 2- C/82M/ 9-1-79

విదేశీ సంస్థల కుట్రలపట్ల అప్రమత్తత: కార్మికులకు పశ్చిమ బెంగాల్ పి.సి.సి. హెచ్చరిక

కలకత్తా, జనవరి 18— దేశంలో అస్థిరత్వం కల్పించడానికి ప్రత్యేకించి తమ్మును ప్రచారం చేయడంద్వారా, పరిశ్రమలను చేస్తున్న ప్రయత్నాలపట్ల అప్రమత్తతతో వుండి వలసిందని ఎట్టివు బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తన్ను పార్టీ కార్యకర్తలను కోరింది.

విస్తృతమైన రాష్ట్రకార్యవర్గ విస్తృత సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. సమావేశానికి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అతుల్ యెయ్యి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. రే కూడా సమావేశానికి హాజరయ్యారు.

సమావేశం అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ సుగత రాయ్ విలేకరులకు సమావేశ వివరాలు తెలియజేస్తూ, అభివృద్ధి నిరోధక శక్తులను అతిశయించి దుండగులు కార్మికులను వ్యతిరేకంగా ప్రచారం తీవ్రతరం చేయాలని కూడా నిర్ణయించినట్టు చెప్పాడు.

కీలకాయుధాల పరిమితిపై చర్చలు

అమెరికా కొత్తప్రతిపాదనలు చేసినట్టు వెల్లడి

వాషింగ్టన్, జనవరి 18— కీలకాయుధాల పరిమితి సమస్యపై అమెరికా, రష్యాల మధ్య జరుగుతున్న చర్చలలో అమెరికా కొన్ని కొత్త ప్రతిపాదనలను సమర్పించినట్టు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

గత కొత్త ప్రతిపాదనలను అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబారి అనటోలీ డ్రాబ్రినిన్‌కు మొన్న అందచేసినట్టు ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

ఈ పరిమితులపై స్థూలంగా ఒప్పందాన్ని నాడించే విధిత్రం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు బ్రెజ్నెవ్‌తో గర్వం విమర్శం వల్ల పుంగళూరు వాడు కిసింజర్ మాస్కో వెళ్ళనున్నాడు.

ఈ చర్చల సందర్భంగా రష్యా అనుసరిస్తున్న వైఖరిలో సడలింపు మాదనలు వ్యక్తమైన అనంతరమే తనను మాస్కో రావలసిందిగా ఆహ్వానించడం జరిగిందని కిసింజర్ మొన్న విలేకరుల గోష్ఠిలో విశదీకరించాడు.

బొగ్గుగనుల త్రవ్వకానికి ప్రయివేట్ సంస్థల కొళ్లు రద్దు

న్యూఢిల్లీ, జనవరి 18— బొగ్గు దొరికే ప్రాంతాలను కొలతలు తీసుకున్న ప్రయివేట్ కంపెనీల కొలతహక్కులను రద్దుచేసి, ఆ హక్కులను ప్రభుత్వ రంగ సంస్థలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

అక్రమంగా, అనవసరంగా బొగ్గు గనుల త్రవ్వకాన్ని అరికట్టడానికే ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

బొగ్గుగనుల కంట్రోలు ఉత్తర్వుల క్రింద అక్రమంగా గనులత్రవ్వకం జరుపుతున్న బొగ్గుకంట్రోలర్ ఉత్తర్వులు జారీ చేశారు.

బీహార్ రాష్ట్రంలోనే పది ప్రాంతాలలో అనధికారికంగా ప్రతిరోజు 10 టన్నులకు పైగా బొగ్గు త్రవ్వుతున్నట్టు అధికార పూర్వకమైనట్టు తెలుస్తున్నది.

బీహార్‌లోని గిరిడి జిల్లాలో వున్న మూడో బొగ్గుగనికి ఎదురుగా వున్న గనిలో జరిగిన సంఘటనపై విచారణకు 1975 జూలైలో న్యాయస్థానాన్ని ఏర్పాటు చేశారు. అనధికారికంగా బొగ్గు త్రవ్వుతున్న ప్రాంతాలను సందర్శించి, అటువంటివారిపై క్రిమినల్ కేసులను గట్టిగా శిక్షించవలెనని సూచించింది. ఆ న్యాయస్థానం సూచించింది.

బొగ్గుగనులకు ప్రాంతాలు స్వాధీనం చేయకపోతే, వాటిని ప్రయివేట్ కంపెనీలకు అప్పగించి ఆ న్యాయస్థానం అభిప్రాయపడింది.

ఆ మేరకు ఇచ్చిన అప్పగింతలను ప్రభుత్వ బొగ్గుపాడిశ్యాలు, అక్రమంగా గుడ్డలు పెట్టి, అక్రమ బొగ్గు త్రవ్వకం ఆపకపోవడానికి తర్వాత తీసుకోవాలని ఆ న్యాయస్థానం సూచించింది.

ప్రభుత్వ బొగ్గుగనుల ప్రాంతాలు ప్రయివేట్ వ్యక్తులకు ఇచ్చిన కొలతహక్కులను ప్రభుత్వం తీసుకోవాలనీ ఆ న్యాయస్థానం సిఫారసు చేసింది.

పిల్లల ఎత్తుకు, ఆహార పుష్టికి సంబంధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18— ప్రతి జాతికీ చెందిన జీవి ఒక ప్రత్యేక రీతిలో పెరుగుతుంది. దాని గరిష్ఠ ప్రమాణం అభివృద్ధులను వారసత్వం నిర్ణయిస్తుందని భావిస్తున్నారు. అయితే ఆహారపదార్థాలలో పుష్టి అధికంగావుంటే అదీ జాతి జీవుల వారసత్వంవల్ల వారి ప్రయోజనం పొందగలుగుతాయి. ఈ సూత్రం దృష్టిలో రాష్ట్రంలో (నర్సిమెంటరీ ఫుడ్ ఫీడింగ్) ఉచిత ఆహారం అందిస్తున్న పిల్లల ఎత్తును నిర్ణయించే పరిశీలన ఇక్కడి పోషణ సైన్స్ కాలేజి నిపుణులు జరిపారు.

ఈ ఉచిత ఆహార పథకం కార్యక్రమం మూడు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైంది. రాష్ట్రంలోని మురికివాడలలోని పిల్లలకు, గిరిజన ప్రాంతాలలోని పిల్లలకు ఒక పూటకు మొదటి అయిదేండ్ల వయస్సు పిల్లలకు వారు మామూలుగా తినే ఆహారానికి తోడుగా మరికొంత ఆహారం పుష్టికరంగా సప్లయి చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశం.

ఈ ఆహారం అందుతున్న వారిలో ఒక యేడాది లోపు వయస్సు పిల్లల ఎత్తు సగటు ప్రమాణాల ప్రకారం 11.6 శాతం తక్కువగా వుందని ఈ పరిశీలనలో తేలింది. 1-2 సంవత్సరాల వయస్సు పిల్లల ఎత్తు 9.2 శాతం, 2-3 సంవత్సరాల వయస్సు పిల్లల ఎత్తు 9.8 శాతం తగ్గింది. అయితే 3.4 సంవత్సరాల వయస్సు పిల్లల ఎత్తు 4.7 శాతం, 4.5 సంవత్సరాల వయస్సు పిల్లల ఎత్తు [illegible] ప్రమాణాలతో పోల్చితే ఆహారం వల్ల ప్రయోజనం పొందుతున్న ఒక ఏడాదిలోపు వయస్సు పిల్లల ఎదుగుదల 22.2 శాతం తక్కువ, 1-2 సంవత్సరాల వయస్సు పిల్లల ఎదుగుదల 19.4 శాతం, 2-3 సంవత్సరాల వయస్సు పిల్లల ఎదుగుదల 19.1 శాతం తక్కువ 3.4 సంవత్సరాల వయస్సు (గ్రూప్) పిల్లల ఎదుగుదల 17.4 శాతం, 4.5 సంవత్సరాల వయస్సు పిల్లలలో అది 13 శాతం తక్కువ.

ఈ ఆహారంవల్ల ప్రయోజనం పొందుతున్న పిల్లల వయస్సు పెరిగిన కొద్దీ ధారణీయ ప్రమాణాల ప్రకారం వారి ఎత్తులు, లావులలో తేడా తగ్గుతున్నదని ఈ వివరాలు వెల్లడిస్తున్నాయి.

అగాథా క్రిస్టికి అంత్యక్రియలు

లండన్, జనవరి 18—అత్యధిక సంఖ్యలో పుస్తకాలు అమ్ముడైన రచయిత్రి అగాథా క్రిస్టికి మొన్న అంత్యక్రియలు జరిగాయి.

4) సంవత్సరాల పాటు వివరించిన వ్యాధితో బాధపడుతూ ఎడబాటుగల స్మృతి వాటికలో ఆమె భౌతిక దేహాన్ని అవనం చేశారు.

83 సంవత్సరాల వయస్సులో మరణించిన ఈ రచయిత్రి అంత్యక్రియలు 900 సంవత్సరాల నాటి బర్కిక్ చర్చిలో జరిగాయి.

స్పానిష్ పార్లమెంట్ గడువు పొడిగింపు

మాడ్రిడ్, జనవరి 18— తమ పార్లమెంటుకి సమావేశాల గడువును ఒక ఏడాది వరకు పొడిగించినట్లు మొన్న ప్రకటించింది. రాజకీయ ఎజెండా నిర్మాణానికి కొత్త ఎన్నికల కాసనాన్ని రూపొందించడానికి వ్యవధి ఇచ్చే ఉద్దేశంతో ఈ చర్య తీసుకొన్నట్టు ప్రభుత్వం వివరించింది.

గోదావరి రైలు-రోడ్డు బ్రిడ్జిపై ప్యాసింజర్ రైళ్ళ రాకపోకలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 18— గోదావరి నదిపై ఇక్కడ నిర్మించిన రైలు-రోడ్డు వంతెనపై ప్రయాణీకుల రైళ్ళ రాకపోకలకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రాజన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

18 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 2.9 కిలోమీటర్ల పొడవుగల ఈ రైలు-రోడ్డువంతెనను 1974వ సంవత్సరం నవంబరు 20వ తేదీన రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసిన విషయం పాఠకులకు విదితమే. గత డిసెంబరు తొమ్మిదవ తేదీ వరకు రాజమండ్రి-కొవ్వూరుల మధ్య గుండు రవాణా కొనసాగింది. రాజమండ్రి, కొవ్వూరు స్టేషన్ల వద్ద సిగ్నల్ క్యాబిన్‌లను పునర్వ్యవస్థీకరించిన తరువాత రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. కాపర్ గత 15వ తేదీన రైలు మార్గాన్ని తనిఖీచేసి ప్రయాణీకుల రైళ్ళ రాకపోకలకు అనుమతి యిచ్చారు.

ఈ సందర్భంగా శ్రీ రాజన్ ప్రసంగిస్తూ, ప్రజలకోర్కె మేరకు ఈ నెల 26వ తేదీనుండి పిఠాపురం-హోరామెయిల్ అన్నవరంవద్ద, ఈనుకొనను ఎక్స్‌ప్రెస్ ద్వారాపూడి వద్ద, గోదావరి ఎక్స్‌ప్రెస్ పిఠాపురంవద్ద ఆగుతాయని చెప్పారు.

ఓబయువాడ డివిజనల్ మేనేజరు డెంటి శ్రీ ఎం.ఎ. చెరియన్ స్వాగతం చెప్పారు. శ్రీ లియాకత్ అలీ వందన సమర్పణ చేశారు.

ప్రారంభోత్సవం తరువాత శ్రీ రాజన్ ఇతర రైల్వే ఉన్నతాధికారులతో ప్రత్యేక రైలు రాజమండ్రినుండి పిఠాపురానికి బయలుదేరి వెళ్ళారు.

పిఠాపురం పముఖుల విజ్ఞప్తి

పిఠాపురం, జనవరి 18— దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్ రాజన్‌కు పిఠాపురం రైల్వే స్టేషనుకు తరలి చేశారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, పలువురు వ్యాపారస్తులు కిరాణా వర్తకులు, బియ్యం మిల్లులు, విద్యార్థి సంఘాల యూత్ కాంగ్రెసులకు చెందినప్రతినిధులు శ్రీ రాజన్‌ను కలుసుకుని పిఠాపురం స్టేషన్‌లో గోదావరి ఎక్స్‌ప్రెస్, ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ఆగే ఏర్పాటు చేయవలసిందని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

స్థానిక ప్రజల యిబ్బందులను గురించి జనసేన పక్షాన శ్రీ దివకర్ల వెంకటప్పయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్. ఎస్ ఆర్. మూర్తి, శ్రీయుతులు డాక్టర్ జి వెంకటనారాయణ, డాక్టర్ పి. రంగారావు, డి. మాధవరావు వివరించారు.

రవాణాలో వర్తకుల కొరకు ఎళ్ళ సుంచి వర్తకులు ఆవహరిస్తున్న పలువురిని ఒక వర్తక ఎజెంటు శ్రీ రాజన్ దృష్టికి తీసుకొచ్చారు.

జనవరి 20 వ తేదీ నుంచి గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు పిఠాపురం స్టేషన్‌లో ఆగుతుందని శ్రీ రాజన్ అక్కడికక్కడే ప్రకటించారు. అందుకు ప్రజలు తమపూర్ డాక్టర్ వెంకటనారాయణ శ్రీ రాజన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

24 వ తేదీన రాష్ట్రంలో జరిగే కార్యక్రమం

మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18— అర్థిక సమాచార శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఈ నెల 24వ తేదీ జరిగే 20 అంశాల అర్థిక కార్యక్రమం వివరాలను మొన్న ఇక్కడి వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ చర్యలు పందర్భంగా షెడ్యూల్డు తరగతులకు జాతులు, ఇతర దుర్బల వర్గాలవారికి విశేష సహాయం పట్టాల పంపిణీ జరుగుతుంది. భూమి లేని పట్టి పేదలు సాగుచేసుకోవడానికి ఎకరివచ్చే భూములను పట్టాలు ఇవ్వడం; లాండ్ కాంపైన్ జేవన్ ఎత్తకొలవంటి వాటి ప్రాంతీయ ప్రణాళిక గ్రామీణ విద్యుదీకరణ, ఇరిగేషన్ ఎత్తకొలవంటి అర్థిక గ్రామ అభివృద్ధి ప్రాంతీయ పథకం, పరిశ్రమల విస్తరణలో రాష్ట్రమంతటా పారిశ్రామిక పథకం యజమానులు, కార్మికులు విస్తరించే ఉమ్మడి ఉత్పత్తులు, అర్హతోత్పత్తి పాలనకు ఉద్యోగులు, ఎవరివారి పథకం ఎత్తకొలవ ప్రాంతీయ పథకం, విద్యార్థులు, హాస్టళ్ళలో ఉపనిచేసేవారు పాల్గొనడానికి వీలైన పాయింటు కార్యక్రమాలు, సూపర్ బజార్లు ప్రాంతీయ పథకం వంటివి అనగా అవి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందని అయిన పేర్కొన్నారు.

అర్థిక కార్యక్రమం ప్రాముఖ్యాన్ని వివరించే యత్నాలను పట్టణాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను, ముఖ్యమైన కేంద్రాలలో బహిరంగ సభలు జరిపి ఆలోచన కలిగించి కూడా మంత్రి చెప్పారు. ఆ పథకంలో ఈ కార్యక్రమం ప్రకారం ఇంతవరకు సాధించిన అభివృద్ధి ప్రజలకు వివరించి ఇకముందు అమలుపరచవలసిన పనులను కూడా సూచిస్తారు.

తాత్కాలిక ఉద్యోగులకు ప్రత్యేక పరీక్షలు: ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18— తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించుటకు లోగడ తలపెట్టిన వారికి ప్రత్యేక పరీక్ష నిర్వహించాలని తాత్కాలిక ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఉద్యోగ కల్పన జరిగినంతవరకు ఈ పరీక్ష నిర్వహణ కొనసాగాలని వారు కోరారు.

తాత్కాలిక ఉద్యోగులకు కొత్తగా ఉద్యోగాలలో చేరుతున్న వారికి ఒక పరీక్ష పెట్టవలసిన పరిస్థితి ప్రభుత్వం చేకూర్చలేదు. లేదని తాత్కాలిక ఉద్యోగుల సంఘం నాయకులు ఎమితి అధ్యక్షుడు శ్రీ వాసయ్య ఎన్నో ఒక ప్రకటన చేశారు.

"ఎగుమతులన్ను పెంచకపోతే దిగుమతి విధానం సవరణ"

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ హెచ్చరిక

కలకత్తా, జనవరి 18— ఎగుమతుల ద్వారా దిగుమతి చేసుకున్న వాటికి చెల్లించదలచిన మొత్తాన్ని సంపాదించలేకపోతే ఉదారమైన తన దిగుమతి విధానాన్ని సవరించుకోవలసి వస్తుందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ మొన్న పరిశ్రమల యజమానులను, వాణిజ్యవేత్తలను హెచ్చరించారు.

ఆ విధంగా చేయవలసి రావడం దురదృష్టకరమైనదని, దాని ప్రభావం దేశ ఆర్థిక విధానంపై వుంటుందని, పరిశ్రమలకు హానికరమని ఆయన అన్నారు.

తూర్పు ఇండియా మిల్లర్ల అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని శ్రీ ఛటోపాధ్యాయ ప్రారంభించవలసివుంది. కాని ఆయన రాలేదు. ఆయన ప్రసంగాన్ని వాణిజ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రామమూర్తి చదివారు.

మూడు సంవత్సరాలలో 1971-72 నుంచి 1974-75 సంవత్సరాలలో ఎగుమతులు 1608 కోట్లనుంచి 3304 కోట్ల రూపాయలకు పెరిగాయని, అంతవరకు అది శుభలక్షణమేనని. అయితే ముఖ్యమైన వస్తువుల దిగుమతికి కూడా ఆ మొత్తం చాలదని మంత్రి తెలియజేశారు. అత్యధిక ఎగుమతులు జరిగిన సంవత్సరంలోనే విదేశీ వాణిజ్యలోటు కూడా అత్యధికస్థాయిలో వుందని ఆయన అన్నారు.

జనుము అభివృద్ధికి త్రిప్రకృషి

పరిశోధన, అభివృద్ధికి ముఖ్యమైన ప్రయత్నాలు చేసినప్పుడే ప్రపంచమార్కెట్టులో జనుము ముడిసరుకుగా నిలబడగలదని శ్రీ ఛటోపాధ్యాయ అన్నారు.

పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాలు, పరిశ్రమ అవసరాలలో పాల్గొన్నప్పుడు నష్టాలు చాలా తక్కువని. అలక్ష్యం చేసినందుకు మూల్యం చెల్లిస్తున్నామని కేంద్ర మంత్రి అన్నారు.

జాతీయ జనపనార పరిశ్రమ పరిశోధన సంస్థ సాంకేతిక మహాసభలకు శ్రీ ఛటోపాధ్యాయ ప్రారంభోత్సవం చేయవలసి వుంది. కాని, ఆయన హాజరు కానందున ఆయన ప్రసంగాన్ని శ్రీ రామమూర్తి చదివారు.

నిషా దాడులలో బియ్యం, నూకల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18— రాష్ట్ర వ్యాప్తంగా నిషా నిధాలు అక్రమాలు గత వారం జరిపిన ఆకస్మిక దాడులలో 14 క్వింటాళ్ల 925 రూపాయలు నిషేధించిన బియ్యాన్ని నూకలను విచారణ అనంతరం స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా 40 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. విజయవాడ జిల్లా కృష్ణాపురంనుంచి మహారాష్ట్రకు బియ్యాన్ని తరలివేస్తున్న 18 గాడిదలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఒరిస్సా రాష్ట్రానికి అక్రమంగా రైలులో బియ్యాన్ని తరలివేస్తున్న 11 మంది వ్యక్తులను ఇచ్చాపురం రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేశారు.

పిఠాపురం పముఖుల విజ్ఞప్తి

పిఠాపురం, జనవరి 18— దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్ రాజన్ మొన్న పిఠాపురం రైల్వే స్టేషనును తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, పలువురు వ్యాపారస్తులు కిరాణా వర్తకులు, బియ్యం మిల్లులు, విద్యార్థి సంఘాల యూత్ కాంగ్రెసులకు చెందినప్రతినిధులు శ్రీ రాజన్‌ను కలుసుకుని పిఠాపురం స్టేషన్‌లో గోదావరి ఎక్స్‌ప్రెస్, ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ఆగే ఏర్పాటు చేయవలసిందని కోరుతూ మెమొరాండం సమర్పించారు.

అర్థిక కార్యక్రమం ప్రాముఖ్యాన్ని వివరించే యత్నాలను పట్టణాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను, ముఖ్యమైన కేంద్రాలలో బహిరంగ సభలు జరిపి ఆలోచన కలిగించి కూడా మంత్రి చెప్పారు. ఆ పథకంలో ఈ కార్యక్రమం ప్రకారం ఇంతవరకు సాధించిన అభివృద్ధి ప్రజలకు వివరించి ఇకముందు అమలుపరచవలసిన పనులను కూడా సూచిస్తారు.

ప్రస్తుతప్రణాళికాంతానికి దేశంలో మరి 13 వేల పోస్టాఫీసులు

కేంద్ర మంత్రి శ్రీ జగన్నాథ్ పహాడియా వెల్లడి

భోపాల్, జనవరి 18— ప్రస్తుత ప్రణాళికాంతంలోపల దేశంలో మరి 13 వేల పోస్టాఫీసులు ప్రారంభించనున్నట్టు కేంద్ర కమ్యూనికేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జగన్నాథ్ పహాడియా మొన్న ఇక్కడి తెలియజేశారు.

శ్రీ ఎహాడియా విలేకరులతో మాట్లాడుతూ, మారిన అర్థిక కార్యక్రమం అనుసరించి తమ శాఖ సౌకర్యాలు కల్పించడానికి వెనుకబడిన ప్రాంతాలు, కొండల ప్రాంతాలు, అడవుల ప్రాంతాలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు.

ఈ నిర్మితిని వెనుకబడిన ప్రాంతాల విషయంలో 15 శాతానికి, పరిహద్దు ప్రాంతాల విషయంలో 10 శాతానికి తగ్గించినట్టు ఆయన చెప్పారు.

సర్వసాధారణంలోని 70 వేల గ్రామాలలో 40 వేల గ్రామాలకు రోజువారీగా తపాలా అందుతున్నదని. ఒక దిగ్బంధం క్రింద 14 వేల గ్రామాలకు మూడు రోజులకొకసారి తపాలా అందేలా శ్రీ ఎహాడియా వివరించారు.

ఇంతేకాకుండా కొద్దినెలలలో 800 లైన్ల గల బ్రాంచ్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజ్‌లను ఏర్పాటు చేయడం ప్రారంభించినట్టు, బొగ్గారి నుంచి కొంటాయికి సూపరి డెయిరింగ్ సౌకర్యం ఏర్పడుతుందని ఆయన తప్పారు.

అగాథా క్రిస్టికి అంత్యక్రియలు

లండన్, జనవరి 18—అత్యధికంగా పుస్తకాలు మొత్తం ప్రపంచాన్ని తన డిటెక్టివ్ కథలతో అలరించిన అగాథా క్రిస్టికి మొన్న అంత్యక్రియలు జరిగాయి.

4) సంవత్సరాల పాటు వివరించిన వ్యాధితో కొండ ఎడబాటుగల స్మృతి వాట

ఉదయగిరి

ఇటీవల నెల్లూరుజిల్లా ఉదయగిరిలో ఉర్దూభాషాభివృద్ధి శాఖను జనాబ్ హాజీ ఉస్మాన్ సాహెబ్ అధ్యక్షతన ఏర్పరిచి కార్య నిర్వాహక వర్గంగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు: జనాబ్ మహమ్మద్ అమీర్ ఉపాధ్యక్షులు: జనాబ్ ఖాదర్ వలిబేగ్. కార్యదర్శి: జనాబ్ అమీర్‌జాన్ సాహెబ్. సహాయ కార్యదర్శి: జనాబ్ మహమ్మద్ హనీఫ్.

సిద్ధవటం

కడప జిల్లా సిద్ధవటం మండల పరిషత్ సమావేశంలో దాసరిపల్లి సబ్ కలెక్టరు శ్రీ ఆర్. కుమార్ గౌడ్ ఇటీవల ప్రసంగించారు. 'పాపాజీ యువజన సంఘం కొత్తయింటికి అయన ప్రారంభోత్సవం చేశారు.

వేములవాడ

సిరిసిల్ల తాలూకా కొత్తపల్లి గ్రామానికి ఇటీవల పెద్దిగ్రామానికి సౌకర్యం చేకూరినది. ఇదివరకు ఇక్కడి ఎలక్ట్రిక్ కాస్ట్ ఉన్నది. దీనివలన చుట్టుపట్టగల సరి గ్రామాలకు సౌకర్యం లభించగలదు.

విజయపురి తాలూకా ఏర్పాటుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, జనవరి 18— నల్లగొండ జిల్లాలో విజయపురి కేంద్రంగా కొత్త తాలూకాను వెంటనే ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఇటీవల జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

నల్లగొండ జిల్లా చిరుమర్తి విద్యాశాఖ మంత్రి కాంగ్రెసు కార్యకర్తలకు ప్రధాని 20 సూత్రాలపథకాన్ని వివరించి దానికి జిల్లా కాంగ్రెసుకార్యదర్శి శ్రీ టి. లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి ప్రసంగిస్తూ పేదలకు న్యాయంకలిగించడంకొరకు వారికి కనీసస్థలాలు కేటాయించు కల్పించుటకొరకు, రాష్ట్రంగ సవరణ 'పునాదిరాయి' వంటివని చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ నిమ్మల రామలింగం తొలుత స్వాగతం పలుకుతూ ఈ అత్యవసరి గ్రామాలకు సౌకర్యం లభించగలదు. పర పరిస్థితిలో అందరికీ తూమి, ఇల్లు, చదువు సమకూడుతాయని. ఈ విషయం లోకృషిచేస్తున్న ఈ నియోజకవర్గంలోని కార్యకర్తలకు పోలీసుల అండ ఎక్కువగా వున్నదని అన్నారు.

ఉన్నతాధికారులు, పెద్దవారి అనుగ్రహాల కొరకే ప్రాకులాడుచున్నారే కాని, పదవతరగతుల వారి సమస్యల గురించి ఆలోచించడం లేదు. అలాంటి అధికారులవలన, అందరికీ న్యాయం చేకూర్చాలనే భావనలో వున్న నాలాంటి కార్యకర్తలు ఎన్నో అన్యాయాలను, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది అని శాసన సభ్యురాలు కుమారి కమలమ్మ సభలో పెట్టిదించారు.

శ్రీ దేవంద్ల రోటయ్య కూడా మాట్లాడిన విదుల శ్రీ డి. రామమూర్తి అధికారులకు సలహాలు తెలిపారు.

సహకార సంస్థ

విజయపురి, జనవరి 18— స్థానిక కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు "సంపమిత్ర"భవనంలో శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చిత్రాన్ని శాసనసభ్యురాలు కుమారి కమలమ్మ రాష్ట్రపతి జక్రుద్దీన్ అలీ అహమ్మద్ చిత్రాన్ని ఆవిష్కరించారు. స్టోర్సు అధికారి శ్రీ చిగురుపాటి సుబ్బారావు స్వాగతం పలికారు.

మద్నూరు తాలూకాలోని 112 గ్రామాలకు విద్యుచ్ఛక్తి

—రెండేళ్ళలో సరఫరాకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, జనవరి 18— మద్నూరు తాలూకాలోని 112 గ్రామాలకు కల్పుట ఎత్తిపోతలద్వారా రెండు వందల్సరాలలో విద్యుత్తు కి సరఫరా చేయగలదని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి శ్రీ జి. జగన్నాథరావు మద్నూరులో ఎండాయతీ సమితి భవనాలకు ప్రారంభోత్సవంచేస్తూ హామీ ఇచ్చారు.

50 వేల రూపాయల ఖర్చుతో ఈ భవనాన్ని నిర్మించారు.

మంత్రి 60 మంది హరిజనులకు, షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి 125 ఎకరాల భూమి పట్టాలను పంచిపెట్టారు.

కార్యక్రమానికి సమితి ప్రెసిడెంటు శ్రీ రామనాథ్ సమ్మిలాల్ అధ్యక్షత వహించారు.

ఆర్మూరు సమితి

నిజామాబాద్, జనవరి 18—రు. 47 66 లక్షల 1975-76 సవరణ బడ్జెట్టును ఆర్మూరు ఎండాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల ఆమోదించినది. సమితి ప్రెసిడెంటు శ్రీ జి. మధుసూదన రెడ్డి అధ్యక్షత వహించారు.

ఆర్మూరు సమితిలో ఉత్తమ ఎండాయతీగా ఎన్నికైన సుప్రీంకాల్ సర్పంచ్ శ్రీ గడం నరసయ్యను జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి. ఎస్. వీరయ్య గౌరవించారు.

జిల్లా పరిషత్తు

నిజామాబాద్ జనవరి 18— జిల్లా పరిషత్తు 1975-76 సవరణ బడ్జెట్టును, 1976-77 బడ్జెట్టు అంచనాలను ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించారు.

పరిషత్తు చైర్మన్ శ్రీ వి. ఎస్. వీరయ్య సమావేశానికి అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ బదిరీనారాయణ బడ్జెట్టులను వివరించారు.

శాసనసభ్యుడు డాక్టరు వి. శుక్లధర రావు ప్రసంగించిన పిదప ప్రధాని 20 సూత్రాల పథకాన్ని జిల్లాలో అమలు జరుపడంలో జిల్లా పరిషత్తు సభ్యులంతా సహకరించవందుకు జిల్లా కలెక్టరు శ్రీ ప్రభాకర్‌రావు ప్రశంసించారు.

ఉద్యోగుల సంఘం

నిజామాబాద్, జనవరి 18—ఎడుత్యోద్యోగులు తమ విద్యుక్త ధర్మాలను సమర్థవంతంగా నిర్వహించినపుడే వారికి లభించిన సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వ ప్రతిపత్తులు ముందుకు రాగలరని శాసన సభ్యులు డాక్టరు వి. శుక్లధరరావు మన్నారు. అభివీక్షత మూడవ అంగతి తపాలా సిబ్బంది సంఘం నిజామాబాద్ జిల్లాగా పదవ వార్షికసభకు ముఖ్య అతిథిగా పాల్గొని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టరు జనరల్ శ్రీ ఎస్.ఎస్. రాఘవాచారి సభను ప్రారంభించారు.

తపాలా సర్వీసు డెప్టీ డైరెక్టరు శ్రీ ఎ. వి. రావు యూనియన్ వార్షిక కార్యదర్శి శ్రీ ఏ. రామమూర్తి కూడా సభలో ఉపన్యసించారు. శ్రీ వి. జి. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. హమీద్ వందన సమర్పణం చేశారు.

బయ్యారంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జనవరి 18 — గుడిమిళ్ళ సమితిలోని బయ్యారంలో 15 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ కమ్మం కలెక్టరు శ్రీ పి.వి.ఆర్. శాస్త్రి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌వల్ల 15 ఎకరాలకు నీటివసతి ఏర్పడుతుంది.

ఈ కార్యక్రమానికి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ వి. సత్యం అధ్యక్షత వహించారు.

అనంతరం జిల్లా కలెక్టరు శ్రీ ప్రభాకర్ మాట్లాడుతూ ఎంచెట్టారు. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయడంతో రాష్ట్రంలో పత్తి వాంతాలను కిలోలు కొనడం నిలిపివేయడం వల్ల ఇబ్బందులు కలిగిస్తున్నట్లు తెలుస్తోంది.

తెనాలిలోని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకికి చెందిన ఇందిరా మహిళా భవనానికి ప్రారంభోత్సవం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వర్సస్ - ఇన్‌చార్జి శ్రీ అక్కిరాజు భాస్కరదేవరావు

ఆదాయంలో మూడువంతులు విద్యా పద్దుకు కేటాయింపు

—గిద్దలూరు సమితి బడ్జెట్టుకు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, జనవరి 18— ప్రకాశం జిల్లా గిద్దలూరు పంచాయతీ సమితికి 1976-77లో ఆదాయం రు. 28 25.000 వుంటుందని అంచనావేసి, ఆ మొత్తం నుంచి పాఠశాలవిద్యకు 21లక్షల రూపాయలను కేటాయించారు.

గిద్దలూరు సమితి సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ ముత్తుముల భాస్కరరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగినది. 1975-76 రివైజ్డు బడ్జెట్టు, 1976-77 అంచనా బడ్జెట్టును వీరు ఆమోదించారు. 75-76కు ఆదాయం రు. 26,77,000లు, ఖర్చు రు. 25.17.400 అని సూచించారు.

ప్రజారోగ్యం, పారిశుద్ధ్యానికి లక్షరూపాయలను, రహదారులకు 20 వేలను, వ్యవసాయానికి రు. 13 వేలను, ఎత్తిపోతలకు రు. 17 వేలను, మహిళావంశీమానికి రు.18,500లను, సాంఘిక వంశీమానికి రు.12 వేలను, చిన్నతరహా పనులకు రు. 15 వేలను 1976.77 అంచనా బడ్జెట్టులో కేటాయించారు.

ఇదివరకట్లనుంచి బారిజేవివలై రెడ్డి తర్ల మీదుగా కంభం-కడపరోడ్డును తూర్పు వెళ్ళనుంది అక్కడపల్లె. కె. వి. చెర్వు అంబవరంమీదుగా గిద్దలూరు రోడ్డును జిల్లాపరిషత్తువారి యాజమాన్యానికి బదిలీ చేస్తూ వీరు ఏకగ్రీవంగా ఆమోదించారు.

గ్రామాలలో తక్కెర, ఆహారధాన్యాల పంపిణీపద్ధతిని తహశీలుదారు శ్రీ సత్యమూర్తి వివరించారు.

సమితిసిబ్బంది, సభ్యులు, అధ్యక్షులు శ్రీ ముత్తుముల భాస్కరరెడ్డికి పీఠాలు వన్నావంచేశారు. శ్రీదప్పిరి పాండురంగారెడ్డి, శ్రీ వెంకటరంగయ్య, వి. డి. ఓ. శ్రీ రంగారెడ్డి. శ్రీ భాస్కరరెడ్డి సమితి అభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. ఈశ్వరరెడ్డి వందన సమర్పణం కావించారు.

విద్యార్థుల సేవ

గిద్దలూరు, జనవరి 17— అర్థికశాఖ మంత్రి శ్రీ పిడికిల రంగారెడ్డి మున్న ఇక్కడకు సమీపాన మోదంపల్లె, గిద్దలూరు శ్రీ వివేకానంద కళాశాల జాతీయ సేవాదళపు శాఖలోని వందమంది విద్యార్థులు 12 రోజులలో నిర్వహించిన పల్లాంగు మట్టిరోడ్డును, పల్లాంగు గుండ్లపేనపల్లి రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ దప్పిరి పాండురంగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శాఖాధికారి శ్రీ కె. వెంకయ్య స్వాగతం పలికారు.

కోవూరు సమితి గ్రామంలో పాఠశాల భవన ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జనవరి 18— నెల్లూరు జిల్లా కోవూరు సమితిలోని పెదవుటేరు గ్రామంలో 10 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన పాఠశాల భవనానికి నాలుగు వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఇన్‌స్టాండ్ వెయిటింగ్ రూమ్‌కు సమితి అధ్యక్షులు శ్రీ వెంకట్రామారెడ్డి ఈనెల 12 న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు గృహవసతి కల్పించడానికై శ్రీ బతేపాటి గోవాలరెడ్డి తన మాతృశ్రీ బతేపాటి వెంకమ్మ న్యాయకార్యాలయం ఆరు వేల రూపాయలు విలువ చేసే పాఠశాల భవనంలో సహకారాన్ని ఉదారంగా ఇచ్చినందుకు హర్షం ప్రకటిస్తూ, అయిన కరుణ శీలాన్ని ప్రస్తుతించారు. పాఠశాల భవన నిర్మాణ వ్యయం 10 వేల రూపాయల మొత్తంలో సుమారు నాలుగు వేల రూపాయల్ని పంచాయతీ సమితి భరించినట్లు సమితి అధ్యక్షులు శ్రీ రెడి పల్కొన్నారు.

సెలకు సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ ఎన్. బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో సర్వశ్రీ కె. జి. గిరధర్ దత్, వి. సుబ్బారావు పెట్టు సుబ్బారెడ్డి టి. వి. శేషయ్య ప్రసంగించారు. తొలుత గ్రామం సర్పంచ్ శ్రీ టి. సుందర రామిరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు. ఉప సర్పంచ్ శ్రీ సి. రామగోపాల్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

న ద్యాలలో సర్కస్

నంద్యాల, జనవరి 18— నంద్యాల సబ్ కలెక్టరు శ్రీ ప్రేమదర్శిదాస్ ఇటీవల ఇక్కడ స్యూపర్ సర్కస్ ప్రదర్శనాలను ప్రారంభోత్సవం చేశారు. మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎస్.వి. సుబ్బారావు అధ్యక్షతవహించారు. తొలుత వర్కింగ్ మేనేజరు శ్రీ వి. కె. నాయర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

ఫిబ్రవరి 2 న నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటి కాన్వొకేషన్

హైదరాబాదు, జనవరి 18— ఇటీవల జరుగుతున్న జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ ద్వితీయ స్నాతకోత్సవం వచ్చేనెల రెండవతేదీ సాయంత్రం 4-45 గంటలకు జరుగుతుంది. ఈ స్నాతకోత్సవానికి, యూనివర్సిటీ ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ మోహన్‌లాల్ సుఖాడియా అధ్యక్షత వహిస్తారు.

జంట నగరాలలో బస్సు ప్రయాణీకులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 18— జంటనగరాలలో బస్సు ప్రయాణీకులు ప్రవేశ ద్వారం వద్ద పుట్‌బోర్డుపై నిలబడకూడదని విజ్ఞప్తిచేస్తూ, రవాణాసంస్థ ప్రతినిధి ఒకరు మున్న ఒక ప్రకటన చేశారు. ప్రవేశద్వారం వద్ద నిలబడడం తప్ప విడుదలమేగాక, అనేక ప్రమాదాలకుదారితీస్తుందని, జేబు దొంగలకు, శ్రీలను వేధించేవారికి మంచి అవకాశం చిక్కుతుందని ఆయన తెలియజేశారు.

భద్రాచలంలో మంచినీటి సరఫరా విస్తరణ పథకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జనవరి 18— అరు లక్షల 74 వేల రూపాయల ఖర్చుతో నిర్మాణంలోవున్న భద్రాచలం రక్షిత మంచినీటి విస్తరణ పథకం రామన్న శ్రీరామనవమికి పూర్తికాగలదని వరంగల్లు ఎత్తిక్ హెల్త్ ఆఫీసర్ ఇంజనీరు ఇంజనీరు మిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ పథకం రెండవ దశను విద్యుదోగ ఇంజనీరు పద్మశ్రీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పేరుతో చేపట్టారు.

విస్తరణ కార్యక్రమంలో నీటివంపిణీ క్రింద 7,000 అడుగుల పిడివిగల గొట్టాలను వేయడం పూర్తయినది. ఇటీవల జరిగిన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు నీటిని పుష్కలంగా సరఫరా చేశారని ఆయన అన్నారు.

ఇప్పటికే 305 ఇంటి కనెక్షన్లు, 18 నీటి పంపులద్వారా రోజుకు నాలుగులక్షల గ్యాలన్ల నీటిని భద్రాచలంలో సరఫరా చేస్తున్నారు.

ప్రస్తుతం నిర్మాణంలోవున్న 50 లక్షల గ్యాలన్ల కెపాసిటీగలిగిన ట్యాంకు వచ్చే నెల 15 వ తేదీ నాటికి పూర్తికాగలదని ఇకముందు నీటి సరఫరా పుష్కలంగా వుండగలదని ఇంజనీరు వివరించారు.

మరి 195 ఇంటి కనెక్షన్లు త్వరలోనే ఇస్తామని, ఇంకొక 30 నీటి పంపులు పెట్టగలమని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

వాణిజ్యేతర పన్నుల ఉత్పత్తిదారుల సంఘాలు

జిల్లా రైతుల సభలో పరిషత్తు చైర్మన్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జనవరి 18— కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి మొన్న ఇక్కడ జిల్లా రైతుల మహాసభకు అధ్యక్షతవహిస్తూ పోగాకు, ప్రతి ఏండే కొన్ని ప్రాంతాలలో వాటి ఉత్పత్తిదారుల సంఘాలు నమోదుచేస్తున్నారని, అదే విధంగా ఇతర వ్యవసాయ పంటలు పండించే ఉత్పత్తిదారులు కూడా తమ ప్రయోజనాల రక్షణకోసం సంఘాలను ఏర్పాటుచేసుకోవడం అవసరం అని అన్నారు.

కర్నూలు జిల్లాలో అధిక వర్షాల వల్ల పేదరికనగ, ప్రతితో పాటు అన్ని పైపు పెట్టుబడులు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

తొలుత మహాసభ కన్వీనర్ శ్రీ ఎన్. రఘురామిరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

సభలో మాజీ శాసనసభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ మాట్లాడుతూ, శ్రీశైలం హైవేపై ప్రాజెక్టును బహుళార్థసాధక ప్రాజెక్టుగా మార్చితే, రాయలసీమ వ్యవసాయ ప్రాంతం సర్వాంగాభివృద్ధికాగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమ ప్రాంతానికి కృష్ణానది నీటిలో వాటా ఇవ్వాలని ఆయన అన్నారు. సభలో కొన్ని తీర్మానాలు చేశారు.

చిత్తూరులో ఏకపాత్రాభినయం పోటీలు

చిత్తూరు, జనవరి 18— సాంకేతిక ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ యూనియన్ వారు వచ్చే మార్చి అయిదు, ఆరు, ఏడవ తేదీలలో జరుపనున్న అఖిల సంస్థ రజతోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయిలో చారిత్రక, పౌరాణిక, ఏకపాత్రాభినయం పోటీలను నిర్వహిస్తున్నారు.

పాల్గొనదలచిన వారు తమ పేరు 31వ తేదీలోగా దరఖాస్తులను "కార్యదర్శి, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ యూనియన్, పెద్ద గుడి వీధి, చిత్తూరు.1" చిరునామాకు తెలియజేయవలెను.

ఫిల్మ్, తాలూకా కేంద్రాలలో ప్రభుత్వాలాయర్ల నియామకం

గుత్తి కోర్టు శతాబ్ద్యుత్సవంలో జస్టిస్ చిన్నపరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, జనవరి 18— ఇటీవల అనంతపురం జిల్లా గుత్తిలోని జిల్లా మున్సిఫ్ కోర్టు శతాబ్ది ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగాయి.

తొలి పబ్లిక్ హైకోర్టు జడ్జి జస్టిస్ జి. చిన్నపరెడ్డి అధ్యక్షత వహించగా స్వీకరి శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ వెంకట శివరావు స్వాగతం పలికారు. గుత్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కోన వెంకటరెడ్డి గుత్తి మున్సిఫ్ కోర్టు వివేదికను సమర్పించారు.

బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. మాధవరెడ్డి సందేశాలను చదివారు.

శ్రీ దశరథ రామిరెడ్డి తమ ఉపన్యాసంలో ప్రజాస్వామికంలో లాయర్ల పాత్ర ప్రాముఖ్యత కలిగిస్తారు.

జస్టిస్ చిన్నపరెడ్డి తమ ప్రసంగంలో సామ్యవాద వ్యవస్థ మార్చి చెందడానికి లాయర్లు, కోర్టులు, శాసనాలు ఎంతగా ఎలిచేసే ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరమైనన్యాయం చేకూర్చి పెట్టవలెనని అన్నారు.

ప్రజల భాషతో, ప్రజలు అర్థంచేసుకునేట్టుగా శాసనాలు వుండడం లేదన్నారు. గ్రీకు, లాటిన్ పదాలను కూడా చేర్చి పరిఢంగా జటిలంచేసి ప్రజలను అయోమయంగా పుంచేతున్నారని ఆయన విమర్శించారు.

ప్రభుత్వమే కొందరు లాయర్లను, ఫిర్యాదులను, శాలాశాలను నియమించి, ఆయోమయంగానే పాలక జనాలకు పౌరధ్యాన్ని ఎదుకపరిచి శాసనరక్షాదులు మంచి వారిని రక్షించడానికి ఏర్పాట్లుచేస్తే బాగుంటుందని, తద్వారా ప్రజలవద్దకుపోతలేనని శ్రీ చిన్నపరెడ్డి హామీఇచ్చారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కె. రామకృష్ణారెడ్డి గుత్తి మున్సిఫ్‌కోర్టులోని ప్రమాణ లాయర్ల చిత్రాలను ఆవిష్కరిస్తూ వారితో తమ చిన్నవాటి పరిచయాలను, అనుభవాలను చెప్పారు.

వరిలో జిల్లాజడ్జి శ్రీ పి. రామకృష్ణ, అడిషనల్ జడ్జి శ్రీ నరహరిరావు కూడా మాట్లాడారు.

మరువాడు పబ్లిక్ శ్రీ ఏ. శివశంకర్ అధ్యక్షతవహిస్తూ ప్రస్తుత సమాజంలో శిక్షణ వ్యాయాం పరిస్థితిని వివరించారు. అనేకమంది లాయర్లు మాట్లాడారు.

జస్టిస్ కొండయ్య పబ్లిక్ ముగింపు వక్తృత్వ ప్రతి గౌరవమైనదన్నారు. వక్తృత్వ వృత్తి ధర్మాన్ని అవరిస్తూ దేశసేవ చేయగలుగుతున్నారన్నారు.

లాయర్లు సమాజంలో ప్రజలకు నాయకత్వం వహించవలసినవారని ఆయన అన్నారు.

జస్టిస్ జి. వెంకటరామయ్య రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అనిఫ్ పాషా కూడా సభలో పాల్గొన్నారు.

శ్రీ భీమప్పగౌడ్ మొదలయినవారు వైజ్ఞానిక ప్రదర్శన చిత్రాలు.

శ్రీ మాధవరెడ్డి వందన సమర్పణం చేశారు.

మాజీ కార్పొరేటర్ వంద్యాసం దిల్లీలో శ్రీ పి.పి. కరుణాకర మీనన్ జనవరి 13న తేదీన ఒక సర్వాంగసుందరంలో తన 84వయేట కాలధర్మం చెందినట్టు సోమవారం వార్త.

'సుచిత్ర 46% మైదాతో*
చేసిన వస్తువును కొనవచ్చు—

'నేను నా కుటుంబం కోసం వివాయే కొంటాను.
వివాలో
పాలు ఎక్కువ,
మాల్ట్ ఎక్కువ
ఎటువంటి విధమైన
గోధుమ పిండిగాని, మైదాగాని లేవు.'



హెచ్చు పాల మూలంగా, హెచ్చు మాంసకృత్తులు సంప్రాప్తమౌతాయనీ, కండరాలను దృఢపరచడానికి ఈ మాంసకృత్తులు ముఖ్యమనీ సుచిత్రకు తెలియక పోవచ్చు. ఏ ఇతర మాల్టెడ్ పాల ఆహార పానీయం కన్న వివాలో హెచ్చు మాంసకృత్తులు లభిస్తాయి. గోధుమ పిండినిగాని, మైదానుగాని జీర్ణం చేసుకొనడం కష్టం కనుక, వివాలో గోధుమ పిండిగాని, మైదాగాని విమాత్రం లేవు. గోధుమ పిండి, మైదాలలో మూడో భాగం విమాత్రం కరగని పీచు ఉంటుంది దీనిలో పౌష్టికతత్వం విమాత్రం లేదు.

వివాను కేవలం పాలు, బార్లీ మాల్ట్, గోధుమ మాల్ట్‌లతో చేసారు. వివాలోని అదనపు మాల్టోస్, సులభంగా జీర్ణం కావడమే కాకుండా, హెచ్చు శక్తిని, పుష్టినీ సమకూరుస్తుంది. ఈ గుణాలన్నిటి మూలంగా, వివా పుష్టిని ఇవ్వగలదని పీ డాక్టరు ధృవపరచగలడు.

*ఇటువంటి ఉత్పత్తిలో ప్రధాన పదార్థాలు సుమారు 46% మైదా, 27% మాల్ట్, 26% పాలు, ఇదే వరుసక్రమంలో ఉంటాయి

వివా
మీ డబ్బుకు అత్యధిక విలువను చేకూర్చుతుంది.

అరుత్ అండ్ ఇంటర్‌సిన్ లిమిటెడ్

నీలాసాగరంలో శ్రమదానం చేస్తున్న గుడివాడ ఏ. ఎన్. ఆర్. కళాశాల విద్యార్థులు

(Sex SPECIALIST)

గుప్తరోగ నివారణ

నవీన వైజ్ఞానిక విధానంతో ప్రభుత్వము వారిచే నమోదు కాబడిన భారతదేశంలో సుప్రసిద్ధ గుప్తరోగ వైద్య నిపుణులు డా॥ జుగ్గు గారిచే ప్రత్యేకమైన గుప్తరోగములైన, సుఖవ్యాధులైన మనోవైజ్ఞానిక రీతిలో వ్యాధి పూర్తిగా నివారణ చేయబడును.

డా॥ జుగ్గు ((ప్రభుత్వ రిజిష్టర్డు) సంప్రతించు వేళలు : ఉ॥ 9-00 గం॥ నుండి రాత్రి 9-00 గం॥ వరకు

జయ్ డిస్పెన్సరీ శాంతి విహార్ లాడ్జి. టామ్ నెం. 19 అలంకార్ హోటల్ ప్రక్క ఏలూరు రోడ్. విజయవాడ-2

ఎమ్ఇఐ స్టార్టర్‌లు మాత్రమే గ్యారంటీతో లభిస్తాయి!

ఎమ్ఇఐ ఎమ్ఎస్‌డిరి/ఎనటి 1 టాఇప్ స్టార్టర్ ఇప్పుడు గ్యారంటీతో లభిస్తుంది-భారతదేశంలో ఇలా ఇదే ప్రథమం-నమ్మకం కోసం, బాగా పనిచేసేందుకు. విపరీత పక్షాలకు దాడితిసే కాలిపోవడం మరియు ట్రిప్ అవడం నుండి ఎమ్ఇఐ స్టార్టర్‌లు మీ మోటర్‌లకు రక్షణనిస్తాయి. అమ్మకాల తర్వాత అమోఘమైన సర్వీసు దేశంలో నలుమూలలా ఉచితంగా లభిస్తుంది. మీ దగ్గరలో గల డీలర్‌ను సంప్రదించండి. గ్యారంటీ కార్డుతో వున్న అసలైన ఎమ్ఇఐ స్టార్టర్‌లే కావాలని అడగండి.

తయారుచేయువారు:
ది మైసూర్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లి. బెంగుళూరు.

అమ్మకం మరియు సర్వీసు:
MEI
ఐఎఎస్ హైదరాబాద్ ప్రై. లి., 173, 2వ అంతస్తు, ఫతేమైదాన్, నార్త్ రోడ్, హైదరాబాద్ 500 004 (ఆం.ప్ర.)

సహాయక కార్యాలయాలు: బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • బెంగుళూరు.

Dataram-MEI-185

బ్రాంచులు

10-50-23, రాక్ హిల్ పట్టణం – 530 003

5-1-38, రాష్ట్రపతి రోడ్ సికిందరాబాద్. ఫోన్ : 73227

కార్మికుల వైద్య పరీక్ష పథకం

త్వరలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం

న్యూఢిల్లీ, జనవరి 18—పారిశ్రామిక కార్మికులకు, ఇతర కార్మికులకు, వారి కుటుంబాలకు అన్నివిధాల వైద్య పరీక్షలనిచే కొత్త పథకం ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఇటీవల ఇక్కడ ఈ విషయం తెలియజేశారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో సంప్రతించి ఆ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ పథకం ప్రకారం రెండు రూపాయల బిల్లుతో ప్రతి కార్మికుడు, ఆయన కుటుంబం క్రమపద్ధతిలో వైద్య పరీక్ష చేయించుకోడానికి వీలు కలుగుతుంది. అందుకయ్యే బిల్లును యజమాని భరించాలా, కార్మికుడు భరించాలా అన్నది యింకా నిర్ణయించలేదని శ్రీ అంజయ్య చెప్పారు.

పద్మాలయా యూనిట్‌కు ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి18—పట్టణానికి సమీపాన గ్రామీణ వాతావరణంలో 'పాడిపంటలు' చిత్రాన్ని చక్కగా తీశారని పేర్కొంటూ హీరో కృష్ణకు, పద్మాలయా ఆర్ట్ పిక్చర్సు యూనిట్‌కు విన్న సాయంత్రం హోటల్ నటరాజ్‌లో తారకరామ ఫిలిం వారు ఏర్పాటుచేసిన పలువురు పక్షాల పోగిరాడు. ప్రభుత్వం గుర్తింపు ఈ చిత్రానికి లభించగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

తారకరామ అధినేతలలో ఒకరైన శ్రీ ఎం. సీతారామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, కెంబూరి గోపాలకృష్ణ, పొట్టూరి వెంకట్రావు, వై. రామకుంద్రరావు, రచయిత టి.వి. మహారథి, దర్శకులు చంద్రశేఖరరెడ్డి, శ్రీమతి విజయ నిర్మల చిత్రవిశేషాలను వివరిస్తూ ప్రసంగించారు.

నిర్మాతలు శ్రీ జి. ఆదిశేషగిరిరావు, శ్రీ జి. హనుమంతరావు సంపాదీదారులు శ్రీ అనుమోలు శేషగిరిరావు, శ్రీ జి. వి. రామచంద్రరావు శ్రీ ధారా సత్యనారాయణ తదితర చిత్రరంగం ప్రముఖులు వచ్చారు.

శ్రీ కృష్ణ సమాధానం చెబుతూ 45 రోజులలో చిత్రించిన "పాడిపంటలు" 20 అంశాల కార్యక్రమంలో ఆర్థిక భాగాన్ని ప్రతిబింబించేదిగా వున్నదని అన్నారు.

రంజీట్రోఫీలో బొంబాయిపై హైదరాబాదు జట్టు ఆధిక్యత

బొంబాయి, జనవరి 18—రంజీట్రోఫీ క్వార్టర్ ఫైనల్ పోటీలో హైదరాబాదు జట్టు నేడు మూడవ రోజున మొదటి ఇన్నింగ్స్‌లో 281 పరుగులు చేసి ఆలౌట్ అయింది. వరసంహారావు 69 పరుగులతో అజేయంగా వుండి, తన జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సాధించడంలో ప్రముఖ పాత్ర వహించాడు.

విన్న తన మొదటి ఇన్నింగ్స్‌లో 222 పరుగులు చేసి బొంబాయి జట్టు ఆలౌట్ అయినందున, హైదరాబాదుకు 59 పరుగుల ఆధిక్యత లభించింది. ఆట రేపు కూడా జరుగుతుంది.

కర్ణాటకచే ఏడు వికెట్లకు 396 పరుగులు

బెంగుళూరు, జనవరి 18 — మహారాష్ట్రపై జరుగుతున్న మరొక రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ పోటీలో కర్ణాటక జట్టు నేడు రెండవరోజు లంచ్ సమయానికి తన మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 396 పరుగులు చేసింది.

సౌత్ వెస్ట్ ఇండియా టెన్నిస్ పోటీలు

కొచిన్, జనవరి 18— సౌత్ వెస్ట్ ఇండియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్‌లో జూనియర్ బాలుర డబుల్స్‌ను శంకర కృష్ణన్, రమేష్ కృష్ణన్ గెల్చుకున్నారు. సింగిల్స్ హాల్, సి. కె. భూపతిలను వీరు ఓడించారు.

మహిళల డబుల్స్‌లో విజయపు సంకద్, లక్ష్మి మహాదేవన్ గెలిచారు. సుసన్ దాస్, ఉదయ్‌కిరణ్‌లను వీరు ఓడించారు.

అంతర్రాష్ట్ర అమెచ్యూర్ అథ్లెటిక్ పోటీలు

పాట్నా, జనవరి 18— ఇక్కడ జరుగుతున్న అంతర్రాష్ట్ర అథ్లెటిక్ పోటీలలో నేడు చివరి రోజు ఉదయం మరో ఈవెంట్‌లో రికార్డు స్థాపించడం జరిగింది. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఉమేద్ సింగ్ వివియర్ బాలుర విభాగంలో 60.84 మీటర్ల దూరం జావెలిన్ విసరివేసి కొత్త రికార్డు స్థాపించాడు.

వరంగలు జిల్లా కబాడి పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, జనవరి 18— జిల్లా కబాడి అసోసియేషన్ జిల్లా స్థాయిలో హనుమకొండ పోలీస్ గ్రౌండ్స్‌లో అయిదు రోజులపాటు నిర్వహించిన కబాడి పోటీలు మొన్న ముగిశాయి. పోటీలను జిల్లా కబాడి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వేద ప్రకాశ్ ప్రారంభించారు.

పైనల్స్ పోటీలో వరంగల్లు లాల్ బహదూర్ కాలేజి జట్టు వరకాలం జట్టును 38-12 పాయింట్లతో ఓడించినది.

లాల్‌బహదూర్ కాలేజి జట్టు కెప్టెను శ్రీ సి. రాములు ప్రతిభావంతంగా ఆడి జట్టు తరఫున ఎక్కువ పాయింట్లను సాధించాడు. శ్రీ సి. రాములు గత డిసెంబరులో ఇంపెడ్‌పూరులో జరిగిన జాతీయ కబాడి పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టులో పాల్గొన్నారు.

వరకాలం జట్టులో కెప్టెన్ మనోహరరావు పరిధికోత్సాహంతో ఆడి జట్టు పక్షాన అధికంగా పాయింట్లను స్కోరు చేశాడు.

బహుమతి ప్రదానోత్సవానికి రిజనల్ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా కబాడి అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వెంకట నరసయ్య వివేదికను చదివారు.

విన్నర్సుకు సిల్వర్ రోలింగ్ షీల్డును పట్టిపికేట్లను, రన్నర్సుకు షీల్డును కాపన పట్టాలను శ్రీ పి. ఉమారెడ్డి ప్రదానం చేశారు. ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ప్రభాకర్ వందన సమర్పణ చేశారు.

రాష్ట్రంలో గిరిజనుల ఋణభారం 46 లక్షలు

న్యూఢిల్లీ, జనవరి 18— మొన్న రాజ్యసభలో తెలిపిన సమాధానం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలోని గిరిజనుల ఋణభారం 45 లక్షల 84 వేల రూపాయలకు పైగా వున్నట్లు రాష్ట్రప్రభుత్వం అంచనాగా తెలియజేస్తున్నది.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ రాయబారి శ్రీ కుర్షీద్

ఢాకా, జనవరి 18— బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ రాయబారి మహమ్మద్ కుర్షీద్ మొన్న ఇక్కడ బంగ్లాదేశ్ ప్రెసిడెంటు శ్రీ షయీదుకు తమ నియామక పత్రాలను సమర్పించారు. ఉభయదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా పెంపొందగలవన్న ఆశాభావాన్ని ప్రెసిడెంట్ షయీదు వ్యక్తంచేశారు.

ఆకాశవాణి

మంగళవారం, జనవరి 20

విజయవాడ

ఉ॥ ఏ సత్యనారాయణ: భోలు, 7-45 చిత్రరంగంజి. 8-30 కె యిందుమంద రాజు: ఎమ్మెలిస్. మ॥ 1 30 కన్నడీ-విన్నవీ: ఆచార్యరి కమలాదేవి జ్ఞానలాలు డాక్టరు చిట్టిసేన ఆగతి జవాబులు. సా॥ 7-15 గుంటూరు జిల్లాలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు: వివాహ, కోటేశ్వరరావులో వివరణ. 8.00 మూడు ముక్కలాటిక. రచన: సంపూరి సుబ్బారావు: 8 50 జీవితం నాకు చేస్తేనది: ఆనందం జానకిరామ్ అంగ్ల ప్రసంగం. 9.15 స్పాట్ లైట్. 9-30 జాతీయప్రసంగం. 9.45 త్యాగరాజ ఉత్సవ.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 8-30 బాపేల్లి లోకనాథశర్మ: గానం మగ 11-45 "ఆర్తత్రాణం"—రూపకం రచన: బి. అమ్మతిరాజు, పద్య పఠనం— వై. రామచంద్రరావు. సా॥ 7-15 పాడిపంటలలో వ్యాధులు—నివారణ, 7-45 ఉపాటి విషయం. 8-45 పిల్లలలో శారీరక మానసిక వికాసం. ప్రసంగం. 9.45 చేక్ హూ వేదిసాహెద్ క్లారినెట్.

హైదరాబాద్—బి

ఉ॥ 9-05 కిషోరి అమోన్‌కర్: గానం సా॥ 8-05 కాళిదాస్ కీ సాహిత్య మేం హిందీ ప్రసంగం. 8.35 మగిమసంగీత్: ఉషాఠాకుర్, విశ్వజీందుచౌదరి, మహాతా ఉక్రవర్తి. 9.00 లక్ష్మీశంకర్: గానం.

యువవాణి: ఉ॥ 7-20 అంగ్లంలో నాటిక. 7.50 కవిత్వం ఎందుకు- జె దాసు రెడ్డి ప్రసంగం. సాంకేతికరంగం— ఎదిగిన సాధించిన పరిజ్ఞానం: డాక్టరు ఎ. కాస్కరరావులో వివరిస్తుంది. 7.05 రంగుల తెర : యువజన కళాకేంద్రం పద్యాల సమర్పణ.

విశాఖపట్టణం

ఉ॥ 7.40 బి. విజయేశ్వరరావు: గానం మ॥ 12.05 మధుమంజరి. 12-40 సంగీతం—పి. నారాయణరావు కథానిక. ఆ పెంటిప్ పట్టం—దానివలన లాభాలు: పి. రాధాకృష్ణమూర్తి ప్రసంగం. 1-00 పన్నాలాల్ ఘోష్: వేణువు.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.30 రామనాథ్ కృష్ణన్: గానం 8.20 ముత్తుస్వామి దీక్షితుల కృతులు డాక్టర్ ఎం. బాలమురళీకృష్ణ: గానం డాక్టర్ ఎస్. దక్షిణామూర్తి: వయోలిన్. సి ఎస్. మురుగభూపతి: మృదంగం.

డీలర్లు కావలెను

ప్రసిద్ధిచెందిన మాయొక్క

ICSCO FEEDS

కాటిల్ & పౌల్ట్రీ ఆహారములకు

ఆంధ్రప్రదేశ్ & కర్ణాటక రాష్ట్రములోని అన్ని ముఖ్యకేంద్రములలోను డీలర్లు కావలెను.

ఆ ప్రాంతంలో పలుకుబడి, ప్రాబల్యం కలిగి వ్యాపారమునకు కనీసపు గ్యారంటి ఇవ్వగలిగి మొత్తములకు అడ్వాన్సు చెలించగలిగినవారు మాత్రమే పూర్తి వివరములతో దిగువ వారికి దరఖాస్తు చేయాలి.

ఇండియన్ కమర్షియల్ సిండికేట్
పోస్టు బాక్స్ నెం. 4. కోయంబత్తూరు-641 001.

Sudban

సబ్‌స్క్రిప్షన్ జాబితా నేడే తెరువబడును

ఒక్కొక్కటి రు 10లు-ఫర్ కాష్ ఎట్ పార్-పంటున

2,70,000 ఈక్విటీ షేరు పబ్లిక్ ఇష్యూ

MP

మోడర్న్ ప్రొటీన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 41/372 కొత్తపేట, కర్నూలు - 518 004 (ఆం. ప్ర.)

ఇష్యూ మేనేజ్‌డ్ బై చంపకలాల్ ఇన్‌వెస్ట్‌మెంట్ & సైంటిఫిక్ కన్సల్టన్సీ లిమిటెడ్

Imageads

ప్రగతి పథంలో మన దేశం

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఎన్నోరెట్లు పెరిగింది

1974లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి స్థోమత 19 మిలియన్ కి. వా. స్థాయిని అందుకుంది. 1947లో 1.3 మిలియన్ కి. వా. స్థోమత ఉండేది. ఈనాడు 1.5 లక్షల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సదుపాయం కలిగింది; పొలాల్లో 2.44 మిలియన్ల పంపు సెట్లు విద్యుచ్ఛక్తితో పని చేస్తున్నాయి. ఈ సంవత్సరం విద్యుచ్ఛక్తి స్థోమత మరో 2.6 మిలియన్ కి. వా. పెరుగుతుంది.



దృఢసంకల్పంతో కష్టించి పనిచేస్తే నిలబడగలుగుతాం

davp

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor: Nandury Ramamohana Rao.